## క్లుప్తంగా

### శివాలయాల్లో అన్నపూజలు



శివాలయంలో భక్తులు

**చేగుంట(తూప్రాన్):** మండలంలోని శివాలయాల్లో గురువారం అన్నపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లోని శివలింగాలను పెరుగన్నంతో అలంకరించి అన్నపూజలు చేసి.. అనంతరం అన్నదానం చేశారు. రాంపూర్ అగ్రహారం శివాలయంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ భాస్కర్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి, నాయకులు భాగ్యరాజ్, సిద్దిరాములు, గ్రామస్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

### వైభవంగా ఆత్మలింగేశ్వర ఉత్సవాలు



వాటర్‌బాటిల్స్ అందజేస్తున్న భారతీ సిమెంట్ నిర్వాహకులు

**పెద్దశంకరంపేట(మెదక్):** మండల పరిధిలోని గొట్టిముక్కుల గుట్టపై వెలసిన ఆత్మలింగేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కొప్పోల్‌తోపాటు గొట్టిముక్కులలో భారతీ సిమెంట్ ఆధ్వర్యంలో భక్తులకు వాటర్‌బాటిల్స్, మజ్జిగను అందజేశారు. ప్రతీ యేటా జాతరలో అందజేస్తున్నట్లు డీలర్ బోండ్ల దత్తు తెలిపారు.

### ఎడ్లబండ్ల ఊరేగింపు



శ్రీసోమేశ్వరాలయం చుట్టూ ఎడ్లబండ్లు తిప్పుతున్న దృశ్యం

**చిన్నశంకరంపేట(మెదక్):** చిన్నశంకరంపేటలోని శ్రీసోమేశ్వరాలయం బ్రహ్మోత్సవాలలో గురువారం సాయంత్రం ఎడ్లబండ్లను ఊరేగించారు. ఎడ్లబండ్ల ఊరేగింపునకు ఎదుట జాలారుల చల్లని పందిరి ముందు సాగగా, డప్పు చప్పుళ్లు, యువకుల నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, శ్రీమన్‌రెడ్డి, రామకిష్టయ్య, జీవన్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బండ్ల ఊరేగింపు



ఉత్సాహంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** మండలంలోని చండూర్ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద రెండో రోజు ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. గురువారం ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణలో గ్రామస్తులు అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే ఎడ్ల బండ్ల ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది. గ్రామస్తులు బండ్లను అందంగా అలకరించి గ్రామం చుట్టూ ఉరేగింపు నిర్వహించారు.

### ఎల్లమ్మ జాతర మహోత్సవం



ఎల్లమ్మ జాతరలో కాంగ్రెస్ నాయకులు

**శివ్వంపేట(నర్సాపూర్):** మండల పరిధిలోని చండీ గ్రామంలో కొలువైన ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం గురువారం నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బండ్లు, బోనాల ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, నాయకులు కరుణా కర్‌రెడ్డి, నవీన్‌గుప్తా, గణేష్, అరుణ్, తదితరులు ఉన్నారు.

# ‘ఆయిల్‌పామ్’పై ఆసక్తి!

## జిల్లాలో 832 ఎకరాల్లో సాగు



వెల్దుర్తి: దర్పపల్లిలో ఆయిల్‌పాం తోటలను పరిశీలిస్తున్న అధికారులు

**మెదక్ కలెక్టరేట్:** రైతులను వాణిజ్య పంటల సాగు వైపు మళ్లించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతుంది. అధిక మొత్తంలో సబ్సిడీలు అందిస్తూ సాగుపై ఆసక్తి పెంచుతోంది. ఈ క్రమంలో ఆయిల్‌పాం తోటలు రోజు రోజుకు విస్తరిస్తున్నాయి. జిల్లాలో 21 మండలాలు ఉండగా, దాదాపు అన్ని మండలాల్లో సాగవుతున్నాయి. జిల్లాలోని టేక్మాల్, కొడిపల్లి, రామాయంపేట, రేగోడ్, శివ్వంపేట, తూప్రాన్, వెల్దుర్తి మండలాల్లో అత్యధికంగా తోటలు సాగులో ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో 220 మంది రైతులు 832 ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారు. ఆయిల్‌పాం పంటకు మార్కెట్‌లో సైతం మంచి డిమాండ్ ఉంది. పంట సాగు చేసిన 4 ఏళ్ల నుంచి ఎకరాకు 10 నుంచి 15 టన్నుల పంట దిగుబడి వస్తుంది. క్వింటాల్‌కు రూ. 21,500 ధర పలుకుతుంది. వ్యాపార కేంద్రాలు సైతం అందుబాటులో ఉంటున్నాయి.

**రైతులకు ప్రోత్సాహకాలు**

ఆయిల్‌పాం సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తుంది. ఎకరాకు 57 మొక్కలు అవసరం కాగా, వాటికి రూ. 11,000 సబ్సిడీ ఇస్తుంది. అలాగే డ్రిప్‌కు ఎకరాకు రూ. 20 వేలు, అంతర సాగుకు ఎకరాకు రూ. 4,200.. ఇలా పంట సాగు చేసిన తర్వాత ఐదేళ్ల పాటు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. మొదటి ఏడాది మొత్తం ఎకరాకు రూ. 35,200.. మొక్కల సంరక్షణకు ఏడాదికి (ఎకరాకు) రూ. 4,200 చొప్పున 4 ఏళ్ల పాటు మొత్తం రూ. 16,800 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది.

### కోతుల బెడద ఉండదు



కోతులు, దొంగల బెడద లేని ఏకైక పంట ఆయిల్ పాం. ఒక్కసారి పంట వేస్తే.. సుమారు 35 నుంచి 40 ఏళ్ల వరకు పండుతుంది. నీటి వసతిని బట్టి ఏ సీజన్‌లో అయినా పంట సాగు చేసుకోవచ్చు. పంట అమ్మిన సమయంలో రైతులకు ఎకరాకు కనీసం రూ. 1.60 లక్షలు మిగులుతుంది. రైతులు ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి.

– ప్రతాప్‌సింగ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి

# మల్లన్న జాతరకు భక్తుల రద్దీ



నార్సింగి మల్లన్నగుట్ట వద్ద అగ్నిగుండాలు తొక్కుతున్న భక్తులు

**చిన్నశంకరంపేట(మెదక్):** నార్సింగి మండల కేంద్రంలోని మల్లన్నగుట్ట జాతర గురువారం వైభవంగా జరిగింది. మల్లన్నస్వామికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో పట్నాలు, బోనాలతోపాటు అగ్నిగుండం నిర్వహించారు. మల్లన్నస్వామి బోనంతోపాటు గండదీపం సమర్పించి అగ్నిగుండం తొక్కారు. అనంతరం బండ్ల ఊరేగింపు నిర్వహించారు. మల్లన్నగుట్ట సమీపంలో వెలసిన ఎల్లమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి వచ్చిన దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మల్లన్నకు పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు యాదగిరి, రాజేందర్ రెడ్డి, రాజేశ్, బాచి, శ్రీధర్‌రెడ్డి, గోవర్దన్, సుధాకర్ ఉన్నారు.

కొప్పోల్ జాతరకు హాజరైన ప్రజలు



### కొప్పోల్ జన జాతర



కొప్పోల్ ఆలయంలో ఉమాసంగమేశ్వర కల్యాణం

**పెద్దశంకరంపేట(మెదక్):** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కొప్పోల్‌లో గురువారం జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఉమాసంగమేశ్వరాలయం వద్ద నిర్వహించిన ఎడ్ల బండ్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఎడ్లబండ్లను అలంకరించి యువకుల కేరింతలు, డప్పుచప్పుళ్ల మధ్య ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఆలయంలో ఉమాసంగమేశ్వర కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. పేట ఎస్ఐ.శంకర్, తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీవో రఫీఖ్‌ఉన్నీసాల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణం



ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**శివ్వంపేట(నర్సాపూర్):** శివ్వంపేటలోని ఉమా మహేశ్వరస్వామి, గూడూర్‌లోని సోమేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం గురువారం కనులపండువగా నిర్వహించారు. శివ్వంపేటలో ఉమా మహేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త పబ్బ స్వరూప రమేష్‌గుప్తా ఆధ్వర్యంలో వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ రుద్రాభిషేకం, అన్నపూర్ణాభిషేకం, కాలభైరవ అలంకరణ, పూర్ణాహుతి అనంతరం కల్యాణోత్సవం చేపట్టారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, వివిధ పార్టీల నాయకులు కృష్ణారావు, మన్సూర్, శ్రీనివాస్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, కొండల్, మైపాల్‌రెడ్డి, లక్ష్మీ నర్సయ్య, రాంచంద్రగౌడ్, సత్యం, అశోక్ ఉన్నారు.

### దుర్గమ్మ తల్లికి ఒడిబియ్యం

**శివ్వంపేట(నర్సాపూర్):** మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవం గురువారం ముగిసింది. ప్రతి ఏటా మహా శివరాత్రి సందర్భంగా రెండు రోజుల పాటు జాతర మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా రెండో రోజు అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతరాజు గావు, బండ్లు, బోనాల ఊరేగింపు చేపట్టారు.



దుర్గమ్మ తల్లికి ఒడిబియ్యం సమర్పించిన భక్తులు

### భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు



రథాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

**మనోహరాబాద్(తూప్రాన్):** శివరాత్రి వేడుకల్లో భాగంగా పలు గ్రామాల దేవాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెట్లగౌరారంలో చెల్మనాయగుట్ట వద్ద గ్రామస్తులు బోనాలు సమర్పించారు. తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పాలాటలో శివాలయం వద్ద పూజలు నిర్వహించి దేవుని రథం ఊరేగించారు. లింగారెడ్డిపేట్‌లో రాజ రాజేశ్వరి అమ్మవారిని గ్రామంలో శావా తీశారు. అనంతరం దేవాలయం వద్ద రాజరాజేశ్వరి కల్యాణం నిర్వహించారు. కాళ్లకల్‌లో కాలకంఠేశ్వరాలయం వద్ద అన్నదానం చేశారు. బంగారమ్మ దేవాలయంలో అమ్మవారికి శావా ఊరేగింపు చేశారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**శివ్వంపేట(నర్సాపూర్):** మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ అందజేశారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో మంజూరైన ఈ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, కల్లూరి ముత్యాలు, నారాయణ రావు, అంజిరెడ్డి, రాంచంద్రంగౌడ్, యాదగిరి ఉన్నారు.

# ‘మండలి’ పోలింగ్ ప్రశాంతం

**జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఈ పోలింగ్‌లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలుచోట్ల మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, ఆర్డీఓ రమాదేవి, ఏఎస్పీ మహేందర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.**

**నర్సాపూర్:** నర్సాపూర్‌లో 110 మంది పట్టభద్రుల ఓట్లకు గాను వంద శాతం.. అలాగే..మండలంలో 923మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 653మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 145 మంది ఉపాధ్యాయ ఓటర్లకుగాను 142 మంది ఓటు వేశారు.

**రామాయంపేటలో..**

**రామాయంపేట (మెదక్):** రామాయంపేటలో టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్‌లో ఏకంగా 96.26 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 81 ఓట్లకుగాను 78 ఓట్లు నమోదయ్యాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌లో 950 ఓట్లకు గాను 671 పోలయ్యాయి. పోలింగ్ శాతం 70.63 శాతం నమోదైంది.

**వెల్దుర్తిలో..**

**వెల్దుర్తి(తూప్రాన్):** వెల్దుర్తి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 20 ఓట్లు ఉండగా 19మంది, పట్టభద్రులు 341 మందికి 285 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తహసీల్దార్ కృష్ణ పేర్కొన్నారు. మాసాయిపేట మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 17 ఓట్లు ఉండగా 16 మంది, పట్టభద్రులు 188 మందికి గాను 160 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**చేగుంటలో..**

**చేగుంట(తూప్రాన్):** చేగుంటలో 40 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు గాను 39 మంది, 651 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 499 మంది పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 97.5 శాతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు, 76.88 శాతం ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.

**తూప్రాన్‌లో..**

**తూప్రాన్:** తూప్రాన్‌లో పట్టభద్రులు 824 మందికి 635 మంది 77శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎన్నికల్లో 132 మందికి 126 మంది 96 శాతం ఓటు వేశారు. ఎన్నికల సరళిని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ జయచంద్రారెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి పర్యవేక్షించారు.

**పాపన్నపేట(మెదక్):** స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి పాపన్నపేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్నారు. 826 పట్టభద్రుల ఓట్లు ఉండగా ,547 మంది, 86 టీచర్ల ఓట్లుండగా..81 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**కౌడిపల్లి(నర్సాపూర్):** కౌడిపల్లిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి వంద శాతం, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 82శాతం పోలింగ్ జరిగినట్లు పీఓలు రాజ్‌నారాయణ, రాజు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 8మంది ఓటర్లు ఉండగా.. అందరూ వేశారని, పట్టభ్రదులకు 489మంది ఓటర్లకుగాను 401 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు.



చేగుంట: ఓటుహక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు

**మనోహరాబాద్‌లో..**

**మనోహరాబాద్(తూప్రాన్):** మనోహరాబాద్‌లో 356 మంది పట్టభద్రులకుగాను 326 మంది, టీచర్స్‌లో 33 మందికి 32 మంది ఓటు వేశారు.

**చిలప్‌చెడ్‌లో..**

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** చిలప్‌చెడ్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 11 మంది ఉపాధ్యాయులకు 11 మంది తమ ఓటును వినియోగించుకోగా, 301 పట్టభద్రులకు గాను 260 మంది ఓటు వేశారు.

**కొల్చారం(నర్సాపూర్):** కొల్చారంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 429 మంది ఉండగా.. 342 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ 36 మంది ఓటర్లు ఉండగా 34 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**శివ్వంపేట(నర్సాపూర్):** శివ్వంపేటలో 574 మంది ఓటర్లకు గాను 438 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 47 మందికిగాను 43 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 91.48 శాతం నమోదైంది.

**నిజాంపేట(మెదక్):** నిజాంపేటలో మొత్తం 537 పట్టభద్రులకు గాను 371 మంది, అలాగే 35 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా.. వంద శాతం ఓటు వేశారు.

**టేక్మాల్(మెదక్):** మండలంలో 477 పట్టభద్రుల ఓట్లు ఉండగా 368 ఓట్లు, ఉపాధ్యాయుల ఓట్లు 17కు 17 ఓట్లు పోలయ్యాయి.

**పెద్దశంకరంపేట(మెదక్):** పట్టభద్రులు ఓట్లు 334 ఉండగా, 267 ఓట్లు పోలయ్యాయి. 30 మంది టీచర్లకు గాను 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలలో 69 శాతం ఓటింగ్**

**చిన్నశంకరంపేట(మెదక్):** పట్టభద్రుల ఓటర్లలో 580 మందికి గాను 395 మంది, ఉపాధ్యాయుల ఓటర్లు 41 మందికి గాను 40 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఏఎస్పీ మహేందర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే.. 390 మందికి గాను 236 మంది పట్టభద్రులు, టీచర్స్ 17 మందికి 17 మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**రేగోడ్(మెదక్):** మండలంలో 349 పట్టభద్రుల ఓట్లకు గాను 269 మంది, 18 ఉపాధ్యాయ ఓటర్లకు 18 మంది ఓట్లు వేశారు.

**ఆ అనుభూతి వేరు**

**వెల్దుర్తి(తూప్రాన్):** వెల్దుర్తి మండలంలో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతీ, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. ఆ అనుభూతి వర్ణనాతీతమని వారు పేర్కొన్నారు. పట్టభద్రులకు తగిన న్యాయం చేస్తారని తమ అమూల్యమైన ఓటు వేసినట్లు అక్కా చెల్లెల్లు శిరీష, ఇంద్రజ తెలిపారు.



రామాయంపేటలో పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి



పాపన్నపేటలో సిరా గుర్తు చూపుతున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



కౌడిపల్లిలో ఓటు వేసేందుకు వరుసలో ఉన్న పట్టభద్రులు

### ఘనంగా బండ్ల ఊరేగింపు



మండలంలోని మహమ్మద్‌నగర్‌లో దుర్గాదేవి జాతర ఘనంగా జరుగుతుంది. ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బండ్లు, ట్రాక్టర్లను ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రఘు, వెంకట్‌రెడ్డి, బాలాగౌడ్, రవి, వెంకన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కౌడిపల్లి(నర్సాపూర్):

## సంక్షిప్త వార్తలు

◆ **ఘనంగా శివపార్వతుల కల్యాణం**

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** మండల పరిధిలోని చండూర్ గ్రామంలో గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మురళీధర శర్మ మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కల్యాణోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా జరిపించారన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపవాస దీక్షల విరమణ, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించామన్నారు.

◆ **బండ్ల ఊరేగింపులో అపశృతి**

**పాపన్నపేట(మెదక్):** ఏడుపాయల జాతర బండ్ల ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది. రామతీర్థం గ్రామానికి చెందిన ఎడ్లు బెదిరి పరుగులు తీయగా వాటి వెంట ఉన్న కుర్మ దేవయ్య కాలు విరిగింది. సార గోపాల్ దవడకు గాయాలయ్యాయి. మరో నలుగురికి స్వల్ప గాయాలు కాగా వారికి ఏడుపాయల మెడికల్ క్యాంపులో ప్రథమ చికిత్స చేసి, మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

◆ **పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని వినతి**

**మిరుదొడ్డి(దుబ్బాక):** మండల కేంద్రంలో సబ్ పోస్టాఫీసును ఏర్పాటు చేయాలని వివిధ యువజన సంఘాల ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. గురువారం వారు మాట్లాడుతూ మెదక్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సబ్ డివిజనల్ కార్యాలయంలో వినతిపత్రం అందించామన్నారు. సబ్ పోస్టాఫీసు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ వంటి పట్టణాలకు వెళ్ళాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డిలో సబ్ పోస్టాఫీస్ భవన నిర్మాణం కోసం తమ గ్రామంలో స్థలాన్ని కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. అందుకు మెదక్ తపాలా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో శ్రీను, రామాచారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ **నాచగిరిలో మహా పూర్ణాహుతి**

**వర్గల్(గజ్వేల్):** నాచగిరి శివాలయంలో గురువారం మహా పూర్ణాహుతితో శివరాత్రి పర్వదిన వేడుకలు ముగిశాయి. అర్చకుడు విద్యాసాగర్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం రాజరాజేశ్వరునికి విశేష అభిషేకం నిర్వహించారు. యాగమండపంలో మహా పూర్ణాహుతి చేశారు. వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు.

